నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 22, ఫిబ్రవరి 2026
పేజీలు:4

## అయోడైజ్డ్ ఉప్పుతో ఆరోగ్య ప్రయోజనాలు? 2





# కల్తీ కల్లు వ్యాపారి శ్రీనివాస్‌గౌడ్

- ఎమ్మెల్యే మెప్పు కోసమే అవకాశవాద రాజకీయాలకు శ్రీనివాస్‌గౌడ్ తాపత్రయం
- బి.కృష్ణ నా కాళ్లు మొక్కితే రాజకీయ బిక్షపెట్టా
- మధుసూదన్ గౌడ్ కల్లులో మత్తు కలిపేది నిజం కాదా?
- కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-ఫిబ్రవరి 21:

**వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస గౌడ్ కల్తీ కల్లు** వ్యాపారి అని ఆయన ఇతరులపై పూనకం వచ్చినట్లు ఊగుతున్నారని వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ మండిపడ్డారు. శనివారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో గల్లీ నుండి ఢిల్లీ వరకు వ్యతిరేకంగా ఉన్న బిజెపి, కాంగ్రెస్ వనపర్తిలో లోపాయికారిగా పొత్తు పెట్టుకోవడం జీర్ణించుకోలేకే ఆ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వలేదని చీర్ల చందర్ అన్నారు. తాను చేసింది తప్పైతే అప్పట్లో పార్టీ విప్ జారీ చేశారని తనను కౌన్సిలర్ గా తొలగించకుండా రాజకీయ అవకాశాలు కల్పిస్తూ పార్టీ ఎందుకు ప్రోత్సహించిందని తాను తప్పు చేయలేదని అధిష్టానం గుర్తించినందునే తనపై ఏ మాత్రం చర్యలు తీసుకోలేదని చెప్పారు. అవకాశవాద రాజకీయాల కోసం అధికారంలో ఉన్న ఎమ్మెల్యే మేఘ రెడ్డి మెప్పు పొందేందుకు మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తాను అమ్ముడుపోయినట్లు ఆరోపణలు చేస్తున్నారని అమ్ముడు పోయిన ఆరోపణలను రుజువు చేస్తే తాను దేనికైనా సిద్ధమని సవాలు విసిరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శ్రీనివాస్ గౌడ్ అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క నిరసన కార్యక్రమం చేసి ఉంటే ఆ పేపర్ క్లిప్పింగ్ చూపించాలని డిమాండ్ చేశారు. సీనియర్ అనే పేరుతో అన్ని అవకాశాలు తనకే కావాలని కోరుకోవడం తప్పితే ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసింది ఏమీ లేదని బిఆర్ఎస్ లో చేరేందుకు ఓ పాత్రికేయుడికి ద్వారా మధ్యవర్తిత్వం జరిపింది.. తెలంగాణ భవన్ లో శ్రీనివాస్ గౌడ్ పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది నిజం కాదా అని నిలదీశారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో నాలుగు వార్డులు ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగిస్తే తాను చేయలేనని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని మేగారెడ్డి ఢీకొట్టలేడని ఎస్ఎల్ఎన్ రమేష్, లక్కాకుల సతీష్ ల సమక్షంలోనే పారిపోయింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. డిసిసి అధ్యక్ష పదవి నీకు ఇవ్వలేదని జాతీయ స్థాయిలో పేరు ఉన్న చిన్నారెడ్డిని దేశంలో ఎక్కడా లేనివిధంగా అవమానాలతో ఆందోళనలకు పూనుకున్నది మరిచారా మిగతా 2లో..

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే సిఎం రేవంత్ లక్ష్యం

## సోలిపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

## ముఖ్య అతిథిగా హాజరయిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 21:

**పేదలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే సీఎం రేవంత్‌రెడ్డి** లక్ష్యమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శనివారం ఖిల్లా ఘనపురం మండలం లోని సోలిపూర్ గ్రామంలో సర్పంచ్ సింధు శేఖర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తీనేటి రవీందర్ రెడ్డిలతో కలిసి నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామానికి అనుబంధ గ్రామాలుగా ఉన్న గిరిజన తండా ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. నిరుపేద కుటుంబాల వారికి ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం మిగతా 2లో..





# కల్తీ కల్లు వ్యాపారి శ్రీనివాసగౌడ్

(మొదటి పేజీ తరువాయి)

అని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి డిసిసి అధ్యక్షుడిగా లక్కాకుల సతీ ష్ పేరును ప్రతిపాదిస్తే ఎమ్మెల్యే సమక్షం లో మద్దతు ఇచ్చి పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ను విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర లు, కుయుక్తులు పన్నింది నిజం కాదా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న సౌమ్యుడైన మాజీ కౌన్సిలర్ బ్రహ్మం వారిని నడిరోడ్డుపై వీధి రౌడీలా దాడి చేసింది మరిచారా.. బ్రహ్మయ్య మంచోడు కాబట్టి మౌనంగా ఉన్నాడని మరో నాయకుడైతే నీ పరిస్థితి ఏమిటని హితవు పలికారు. బిజెపి కోసం సొంత వార్డులో పోటీ చేయ కుం డా మాజీ జడ్పీ చైర్మన్ కు మద్దతు ప్రక టించలేదా అని మండిపడ్డారు. శ్రీనివా స గౌడ్ నిత్య నిరాశవాది అని అవకా శాలు వస్తే ఒకలాగా రాకుంటే మరోలా గా వ్యవహరిస్తారని తూర్పారబట్టారు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో తాను తప్పు చేసినట్లయితే పార్టీలో సీనియర్ గా ఉన్న శ్రీనివాస్ గౌడ్ అప్పుడు ఎందుకు మౌనం వహించారని ప్రశ్నించారు. బి కృష్ణ రాజకీయ బ్రోకర్ అని ఓ రేపిస్టుగా చరిత్ర కెక్కాడని బ్రహ్మంగారి వీధిలో బట్టలు ఊడదీసి చితక బాధింది మరిచిపోవద్దన్నారు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో నా కాళ్లు మొక్కితే వైస్ చైర్మన్ పదవి వచ్చిందని అప్పుడు బి కృష్ణ ఎంత డబ్బులు ఇచ్చాదో చెప్పాలన్నారు. వనపర్తి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పాలకమండలిని దించి కాంగ్రెస్ పాలకమండలిని ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే మేఘ రెడ్డి కాంగ్రెస్ కు మద్దతుగా ఓటేయాలని ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీలో నా గురించి మాట్లాడే అర్హత బి కృష్ణకు లేదని నా కాలిగోటికి సరిపోవడం ఆరోపించారు. మధుసూదన్ గౌడ్ అనే వ్యక్తి ప్రతినిత్యం కల్తీకల్లు తయారుచేసి కల్లులో మత్తు కలిపి పేదల ఉసురు తీయడమే కాకుండా అనారోగ్యం పాలు చేస్తున్నాడని అలాంటి వారికి రాజకీయాల్లో స్థానం లేదన్నారు. అలాంటి వారు కూడా ఇతరులపై మాటాడే ముందు వెనకా ముందు ఆలోచించి మాట్లాడాలని హితవు పలికారు.





## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే

# సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



అందిస్తున్నట్లు తెలిపారు. సోలిపూర్ గ్రామం దినదిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాలు అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సోలిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన 3 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొని ఇంటి యజమానులకు బట్టలు పెట్టి ఆశీర్వదించారు. నూతన గృహప్రవేశం చేసిన వారి ఇంటిలో ఎమ్మెల్యే విందు భోజనం చేశారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోయ తరుణ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మేఘా రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తూ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సింధు శేఖర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి తీనేటి రవీందర్ రెడ్డి, డీఎంహెచ్ ఓ సాయినాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మురళీధర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, శ్యామ్ సుందర్ రెడ్డి, కృష్ణయ్య యాదవ్, రాములు నాయక్, సతీష్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.





# అయోడైజ్డ్ ఉప్పుతో ఆరోగ్య ప్రయోజనాలు



**తొర్రూరు, (ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఒరుగంటి సైదులు)-ఫిబ్రవరి 21:**

అయోడైజ్డ్ ఉప్పు వాడకం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కె. మానస అన్నారు.డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అయోడిన్ సాల్ట్ ఉపయోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినీ, విద్యార్థుల ముందు అయోడిన్ కలిసి వున్న ఉన్న ఉప్పు నమూనా,అలాగే అయోడిన్ లేని ఉప్పు నమూనాల ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు ప్రతినిత్యం ఉపయోగించడం వల్ల మెదడు పనితీరు చురుకవుతుం దనీ,పిల్లల్లో శారీరక ఎదుగుదలకు దోహదపడుతుందని, అలాగే థైరాయిడ్ గ్రంథిని చురుకుగా ఉంచుతుందని తెలిపారు. ప్రతిరోజు విధిగా వంటకాల్లో తప్పనిసరిగా అయోడిన్ ఉప్పును వినియో గించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో హెచ్ఎం హెచ్ ఎం స్వాతి, ఉపాధ్యాయులు సరిత, సునిత, సంధ్యారాణి, ప్రవీణ్ కుమార్, శిరీష, యమున, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఫిబ్రవరి 21:**

అంగన్వాడి కేంద్రాల సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాంచారి మడూరు సర్పంచ్ బంగారు రమేష్ తెలిపారు. శనివారం మండలంలోని నాంచారి మడూరు గ్రామ 1, 3 అంగన్వాడీ కేంద్రాలలో ఏఎల్ఎం ఎన్ సీ కమిటీని ఎన్నుకున్నారు. సర్పంచ్ కమిటీ చైర్మన్ గా, అంగన్వాడి టీచర్ కన్వీనర్ గా, 11 మంది స్థానికులను సభ్యులుగా కమిటీని ఎనుకున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న గుడ్లు, ఇతర పౌష్టికాహారాన్ని సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారుల ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయని, పౌష్టికాహార లోపం తలెత్తకుండా సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బి. యాకలక్ష్మి, ఏ. విజయలక్ష్మి, డాక్టర్ మాధవి, ఏఎన్ఎం శోభ, ఆశా కార్యకర్తలు సోమక్క, స్వరూప, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.














# పండు తింటే నిండు జీవితం సాధ్యం

- మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఫిబ్రవరి 21:**

నిత్యజీవితంలో ఆహారంలో పండ్లను భాగంగా చేసుకుంటే నిండు ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ సూచించారు.డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో శనివారం ఫ్రూట్స్ డే నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు 102 రకాల పండ్లను ప్రదర్శించారు. ఏ పండులో ఏ ప్రయోజనం దాగి ఉందో చార్టుల రూపంలో విద్యార్థులు వివరించారు.మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ తో కలిసి చైర్మన్ శ్రావణ్ మాట్లాడారు. నేటితరం ఆరోగ్యకరమైన ఆహారానికి దూరమవుతుందని, ప్యాకేజ్, జంక్ ఫుడ్ కు బానిస అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు పండ్లను భాగంగా చేసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ప్రకృతి మనకు ప్రసాదించిన అపురూప వరం పండ్లు అని, నిత్యం పండ్లు తీసుకోవడం వల్ల విటమిన్లు ఖనిజాలు పీచు పదార్థాలు లభించి గుండె జబ్బులు క్యాన్సర్ వంటి వ్యాధులు దరిచేరవన్నారు. ప్రతి సీజన్లో దొరికే పండ్లను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లను పాఠశాల యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగిరెడ్డి, సంపత్, సునీత, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు,ఇమ్మడి రాంబాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

- జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఫిబ్రవరి 21:**

మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలోని సమత డిగ్రీ కళాశాల నందు ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమత డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా విజయవంతం. తొర్రూర్, 21ఫిబ్రవరి (టీజీ 24) మండల కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాల నందు ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి ,యన్. ఎస్ .ఎస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కి ముఖ్యఅతిథిగా కళాశాల కరెస్పాండెంట్ కోట రఘునాథ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ ,జాబ్ మేళా ను ఉద్దేశించి మాట్లాడుతూ జాబ్ మేళాకే విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు యువకులు గృహిణిలు ఈ ఉద్యోగ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి. ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అనేది భారత దేశం లోని అన్ని రాష్ట్రాలలో విస్తరించింది. వారి దగ్గర వివిధ రకములైన ఉపాధి శిక్షణలు ఉన్నాయి కాబట్టి నేర్చుకొని ఉద్యోగాలు చేస్తూ మంచి స్థాయిలో ఉండాలి, అని కళాశాల కరెస్పాండెంట్ కోట రఘునాథ రెడ్డిఅన్నారు.

జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి మాట్లాడుతూ మా ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. కార్ మెకానిక్, షోరూమ్ హోస్టు, ఎలక్ట్రీషియన్,ఫుడ్ ప్రొడక్షన్, కంప్యూటర్ డేటా ఎంట్రీ వంటి,జాబ్ లకు ఇంటర్వ్యూ ద్వారా ఈ జాబ్ మేళా కి 106మంది అభ్యర్థులు అటెండ్ అయిన వారిలో 30మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారని తెలిపారు,. ఈ కోర్సు వివరాలు రెండు నెలలు శిక్షణ పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ అవకాశాలు వంద శాతం చూపిస్తున్నాం. సమత డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు. భూక్యా స్రవంతి ,యన్. ఎస్ .ఎస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కి ముఖ్యఅతిథిగా కళాశాల కరెస్పాండెంట్ కోట రఘునాథ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ ,జాబ్ మేళా ను ఉద్దేశించి మాట్లాడుతూ జాబ్ మేళాకే విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు యువకులు గృహిణిలు ఈ ఉద్యోగ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి. ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అనేది భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో విస్తరించింది. వారి దగ్గర వివిధ రకములైన ఉపాధి శిక్షణలు ఉన్నాయి కాబట్టి నేర్చుకొని ఉద్యోగాలు చేస్తూ మంచి స్థాయిలో ఉండాలి, అని కళాశాల కరెస్పాండెంట్ కోట రఘునాథ రెడ్డిఅన్నారు. జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి మాట్లాడుతూ మా ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. కార్ మెకానిక్, షోరూమ్ హోస్టు, ఎలక్ట్రీషియన్,ఫుడ్ ప్రొడక్షన్, కంప్యూటర్ డేటా ఎంట్రీ వంటి,జాబ్ లకు ఇంటర్వ్యూ ద్వారా ఈ జాబ్ మేళా కి 106మంది అభ్యర్థులు అటెండ్ అయిన వారిలో 30మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారని తెలిపారు,. ఈ కోర్సు వివరాలు రెండు నెలలు శిక్షణ పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ అవకాశాలు వంద శాతం చూపిస్తున్నాం. సమత డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.







# ఉరి వేసుకొని యువకుడి మృతి

**కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 21:**

కల్వకుర్తి పట్టణ పరిధిలోని 11వ వార్డు (జెసిఎం) భగత్ సింగ్ కాలనీ లో ఉరి వేసుకుని యువకుడు దేశం సాయి ప్రసాద్ రెడ్డి (26)మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. రెండవ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన మృతుని వివరాలు ఇలా ఉన్నాయి. కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన దేశం లింగారెడ్డి జ్యోతి దంపతులకు చెందిన కుమారుడు సాయి ప్రసాద్ రెడ్డి బీటెక్ పూర్తి చేశాడు. మధ్యాహ్నం 1:30 వరకు కాలనీలో అటు ఇటు తిరిగాడని, ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకోవడం జరిగిందని రెండవ ఎస్సై తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని రెండవ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.



# సీసీ రోడ్డు పనుల పరిశీలన: శాంతి సాయి జన్ శేఖర్

**నాచారం, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 21:**

హెచ్ఎంటి నగర్ డివిజన్ శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ ఎంట్రన్స్ వద్ద రూ.10 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ కాలనీవాసులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో నాచారం పరిధిలో సుమారు రూ.9 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు, వాటిలో పలుచోట్ల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఆమోదంతో నాచారం రైతుబజార్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.3 కోట్లు, ఎర్రగుంట హిందూ స్మశానవాటికను వైకుంఠధామంగా అభివృద్ధి చేయడానికి రూ.2.90 కోట్ల నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. టెండర్లు పూర్తయ్యాక పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఇక హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును రూ.30 కోట్లతో సుందరీకరించగా, త్వరలో చెరువును ఖాళీ చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు విఠల్ యాదవ్, మక్తాల శేఖర్ గౌడ్, సంఘం యాదగిరి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీ అధికారుల సోదాలు..

- ఏడిఏ ఆఫీస్‌లో రికార్డులు తనిఖీ

కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 20:

కల్వకుర్తిలో ఏసీబీ అధికారులు చేపట్టిన సోదాలు కలకలం రేపాయి. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్‌లో ఏడిఏగా విధులు నిర్వహిస్తున్న సుందరి కిరణ్ కుమార్ ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని నేపథ్యంలో ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ అధికారులు శనివారం కల్వకుర్తి పట్టణంలో ఉన్న ఏడిఏ కార్యాలయంలో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా డి ఏ ఓ యశ్వంతరావు సమక్షంలో ఏసీబీ సీఐ జలీల్ రికార్డులు తనిఖీలు చేశారు. కిరణ్ కుమార్ విధుల్లో చేరిన విషయంతో పాటు వేతనం, సెలవులు ఎన్ని తీసుకున్నట్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఏఓ స్టేట్మెంట్ తీసుకొని ఎసిబి అధికారులు వెళ్లిపోయినట్లు తెలిసింది. కిరణ్ కుమార్ గతంలో సూర్యాపేట జిల్లాలో డీఆర్డీఏ పీడీగా పనిచేశారు. ఆయన స్వస్థలమైన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామం. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని నేపథ్యంలో ఫిర్యాదు ఆధారంగా శనివారం ఏకకాలంలో ఏడు చోట్ల కిరణ్ కుమార్ ఇంటితోపాటు ఆయన బంధువుల ఇళ్లలో దాడులు నిర్వహించినట్లు ఏసీబీ డిఎస్పి బాలకృష్ణ తెలిపారు. ఈ నేపథ్యంలోనే కల్వకుర్తి అగ్రికల్చర్ ఏడిఏ కార్యాలయంలో సోదాలు చేపట్టారు.



## దాత్తాత్రేయ షష్టమ వార్షికోత్సవంలో పాల్గొన్న పులిమామిడి మమత

సదాశివపేట, (నేటి ఫోకస్‌న్యూస్/భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)- ఫిబ్రవరి 21:

సదాశివపేట పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు ఆలయ ప్రాంగణంలో నెలకొల్పబడిన శ్రీ గురుదత్తాత్రేయ స్వామి వారి షష్టమ వార్షికోత్సవానికి 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ముఖ్య అతిథులుగా విచ్చేసి దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో వారిని ఘనంగా సన్మా నించారు. బల్లెం భారతమ్మ లక్ష్మయ్య గారి నేతృత్వంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించారు. ఉదయం 6.00 గంటలకు స్వామి వారికి మేల్కొలుపు, అభిషే కము, ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భగవద్గీత బృందం సభ్యులు శిరీష, శీలవతి, శమంత, స్రవంతి, కవిత, శశికళ, మాధవి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.









# రేగోడులోని కస్తూర్బాలో ఫుడ్ పాయిజన్

మెదక్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 21:

మెదక్ జిల్లాలోని రేగోడు కస్తూర్బా గాంధీ లో ఫుడ్ పాయిజన్ అయ్యింది. దీంతో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన గురువారం మధ్యాహ్నం భోజనం చేసిన విద్యార్థులు మొత్తం 234 విద్యార్థులు ఉండగా ఇందులో 10 మంది విద్యార్థు లు భోజనం చేశారు. సాయంత్రం డిన్నర్ భోజనం చేసిన నిద్రించి శుక్రవారం నాడు విద్యార్థులు వాంటింగ్స్ చేసుకోవడం వలన వీరికి ప్రభుత్వ ఆసు పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్ట్ ఆధారంగా విద్యార్థులకు మెడిసిన్ అందించడం వలన కోలుకుంటారని డాక్టర్ శ్వేత తెలిపారు. శుక్రవారం మళ్లీ విద్యార్థులకు అబ్జర్వేషన్ చేయడానికి డాక్టర్ శ్వేత వెళ్లారు అంతా నార్మల్ గా ఉంది అని తెలిపారు. ఈ సంఘటన తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ అనిత రామా గౌడ్ తో పాటు మాజీ సర్పంచ్ కుమ్మరి నారాయణ, సీనియర్ నాయకులు కులకర్ణి శ్యామ్ రావు, వీళ్ళ సమక్షంలో గురైన విద్యార్థులకు అస్వస్థతకు గురైన విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి ధైర్యంగా ఉండాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగప్ప, పదో వార్డు నెంబరు దత్తు, అంజా గౌడ్ , జిల్లా గౌడ్, చాంద్ పాషా, బోయిన సతీష్, సాగర్ రెడ్డి, వీళ్లు విద్యార్థులను పరామర్శించి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని విద్యార్థులకు చెప్పారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని మాజీ ఎంపీటీసీ అనిత రామా గౌడ్ హామీఇచ్చారు.

### ప్రపంచ తెలుగు కవుల మహాసభల్లో

## పెద్దవంగర కవికి గౌరవం

- మాతృభాష దినోత్సవ వేడుకల్లో మద్దెల సుధాకర్ గౌడ్ సన్మానం
- సాహిత్య సేవకు గుర్తింపుగా విశిష్ట సత్కారం
- విధి నిర్వహణతో పాటు సాహిత్య సేవ
- అరుదైన కృషికి గౌరవం

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఫిబ్రవరి 21:




మాతృభాష పట్ల మమకారం, తెలుగు సాహిత్యంపై అభిమానం, కళాసేవ పట్ల అంకితభావం ఒకే వేదికపై ప్రతిఫలించిన వేళ ప్రపంచ తెలుగు కవుల మహాసభల్లో పెద్దవంగర కవికి విశిష్ట గౌరవం దక్కింది. తెలుగు భాషాభిమానుల మధ్య సాహిత్య స్ఫూర్తి జ్వాలలు రగిలించిన ఈ కార్యక్రమంలో మద్దెల సుధాకర్ గౌడ్ సన్మానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగరం లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం ప్రపంచ తెలుగు కవుల మహాసభలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కళారత్న అవార్డు గ్రహీత, సాహితీవేత్త పోట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు సాహిత్యాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పెద్దవంగర మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ సాహిత్య సేవను సమాంతరంగా కొనసాగిస్తున్న ప్రముఖ కవి, రచయిత, గాయకుడు మద్దెల సుధాకర్ గౌడ్ను జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించారు. సభా వేదికపై ఆయన సాహిత్య ప్రయాణాన్ని వివరించి, తెలుగు భాషా పరిరక్షణలో ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. మద్దెల సుధాకర్ గౌడ్ తన కవిత్వం ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రజల్లో చాటుతూ, యువతలో భాషాభిమానాన్ని పెంపొందించడంలో విశేష పాత్ర పోషిస్తున్నారు. ఈ గౌరవం పెద్దవంగర ప్రాంతానికే గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. సభలో పాల్గొన్న సాహితీవేత్తలు, కవులు ఆయనకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని సాహిత్య కృషులు చేయాలని ఆకాంక్షించారు.

### రోడ్డు భద్రత వారోత్సవాల్లో

## డ్రాయింగ్ పోటీ

- కార్తికేయ చారికి సత్కారం

(ఫోకస్ న్యూస్/భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)- ఫిబ్రవరి 21:

సదాశివపేట మండలం నంది కంది గ్రామంలో ( నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో నిర్వహించిన రహదారి భద్రత వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్స్‌లో 9వ తరగతి విద్యార్థులకు డ్రాయింగ్ పోటీ నిర్వహించబడింది. రహదారి భద్రత, బాధ్యతాయుత డ్రైవింగ్, కుటుంబ బాధ్యత వంటి అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. నందికంది గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి కార్తికేయ చారి తన సృజనాత్మక చిత్రంతో ప్రత్యేక ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్, క్లాస్ టీచర్ వినోద మేడం మరియు తెలుగు పండిత్ కాంతయ్య ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థికి మోమెంటో బహుకరించి అభినందించారు.పాఠశాల తరఫున కార్తికేయ చారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని ఈ సందర్భంగా తెలియజేశారు.

